ప్రజాశక్తి
ఆదివారం 27 ఏప్రిల్, 2025
5
శ్రీకాకుళం

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 27వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో 1022 ఉద్యోగ నియామకాలకు 20 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, ఫార్మసీ చదువుకున్న 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, రిఫరెన్స్ నంబరుతో పాటు రెజ్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హతల ఒరిజినల్ ధ్రువపత్రాలు, అదనంగా ఒక సెట్ జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9550967353, 9704960160, 7095731303 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎండబెట్టిన చేపలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా...

- ఊహించిన దాని కంటే భిన్నంగా వారి సమస్యలు
- జిల్లాకు మంచి నాయకత్వం ఉన్నా అభివృద్ధి జరగలేదు
- జిల్లా తలసరి ఆదాయం అట్టడుగున ఉండడంపై రోషం రావాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

బుడగట్లపాలెంలో వేట నిషేధ సాయం పంపిణీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, లావేరు

మత్స్యకారుల జీవితాలను మార్చేందుకు అనేక చర్యలు తీసుకున్నామని, వారి జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో శనివారం మత్స్యకార సేవలో భాగంగా వేట నిషేధ సాయం పంపిణీ చేసిన అనంతరం గ్రామంలో మత్స్యకారులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. బుడగట్లపాలెంలో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారుల కష్టాలను తాను స్వయంగా తెలుసుకున్నానన్నారు. ఆడబిడ్డలు ఎండు చేపలు ఎలా తయారు చేస్తారో, గ్రామాల్లో అమ్మడం వంటి విషయాలపై మహిళలను అడిగానన్నారు. ఐస్ బాక్సులు లేక చేపలు నిల్వ చేయలేకపోవడంతో తక్కువ రేటుకే అమ్ముకుంటున్న పరిస్థితులను చూశానన్నారు. తాను ఊహించిన దాని కంటే భిన్నంగా వారి సమస్యలు ఉన్నాయన్నారు. మత్స్యకారులు చాలీచాలని ఆదాయంతో బతుకుతున్నారని, వేట విరామం సమయంలో చేపల వేటకు వెళ్లకపోతే పస్తులతో ఉంటున్నారని చెప్పారు. తానూ బటన్ నొక్కగలనని, నేరుగా మత్స్యకారులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చానని చెప్పారు. దేశంలో ఎక్కడ చూసినా శ్రీకాకుళం వారే ఉంటున్నారని, వారు వేరే ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా అట్టడుగున ఉందని, ఇక్కడి నాయకులకు రోషం రావాలన్నారు.



జిల్లాలో వంశధార, నాగావళి, పచ్చని పంట పొలాలు, గనులు ఉన్నా జిల్లా వెనుకబడి పోయిందన్నారు. మూలపేట పోర్టును ఏడాదిలోగా పూర్తి చేస్తామని హామీనిచ్చారు. మత్స్యకార గ్రామాలను ఎకనామిక్ సెంటర్లుగా మారుస్తామని చెప్పారు. కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న పిడిఎఫ్ ప్యాకేజీలు అందించడంతో పాటు వారికి పునరావాసం కల్పించే చర్యలు తీసుకుంటామన్నారు. నారాయణపురం, తోటపల్లి బ్యారేజీ, మడ్డువలస స్టేజ్-2 పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని హామీనిచ్చారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. బుడగట్లపాలెంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల హామీల అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆదేశించారు.

మత్స్యకారుల అభివృద్ధికి అవకాశాలు

జిల్లా నుంచి మత్స్యకారులు గుజరాత్, చెన్నై వంటి ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడ పనిచేసుకునేలా అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మూలపేట పోర్టు, ఎయిర్‌పోర్టు, హార్బర్లు, జెట్టీల నిర్మాణంతో పాటు కోస్టల్ కారిడార్, టూరిజం అభివృద్ధి వంటి అంశాలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో ఉన్నాయన్నారు.ప్రతి కుటుంబంలోని ఒక్కో మహిళను పారిశ్రామికవేత్తను తయారు చేసి, వారి

సభలో పాల్గొన్న ప్రజలు

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

మత్స్యకారుల సేవలో కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్యేలు కూన రవికుమార్, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, గొండు శంకర్, గౌతు శిరీష, అదితి గజపతిరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

పథకాల అమల్లో కక్షసాధింపులు వద్దు

సంక్షేమ పథకాల అమల్లో కక్షసాధింపు చర్యలకు పాల్పడవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుడగట్లపాలెంలో మత్స్యకార సేవలో పాల్గొన్న అనంతరం ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అనర్హులకు పథకాలు ఇవ్వవద్దని చెప్పారు. సంక్షేమ పథకం మంజూరులో నాయకులు, కార్యకర్తలు ప్రాధాన్యత ఉంటుందన్నారు. వారి చేతుల మీదుగానే సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు. కష్టపడిన వారికి పార్టీ గుర్తించి పదవులు ఇవ్వనున్నామని చెప్పారు. ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజలు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తెలుసుకొని పదవులు ఇస్తామన్నారు. ప్రతి కార్యకర్త బాగు తాను చూసుకుంటానని చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో టిడిపి ఇన్‌ఛార్జి లేకపోయినా సభ్యత్వం బాగా చేశారని కితాబునిచ్చారు. నియోజకవర్గంలో అత్యధికంగా తెలగ, కాపు, ఎస్సీ, మత్స్యకారులు ఏకపక్షంగా కూటమికి ఓట్లేశారని చెప్పారు. టిడిపిలో కొందరు దొంగలు ఉండొచ్చని, ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కైన సందర్భాలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నోరుపారేసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మరోసారి ఉద్యమాలపై నోరు పారేసుకున్నారు. జిల్లా వెనుబడిపోవడంపై చాలా ఆవేదనగా ఉందన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయంలో జిల్లా అట్టడుగున ఉండటంపై సిగ్గుపడాలన్నారు. 20, 30 ఏళ్ల పాటు ఉద్యమాలు చేయడం వల్ల మంచి పేరు పోయిందన్నారు. ఏదైనా కార్యక్రమం చేద్దామంటే జెండాలు లేపుతున్నారని, అందుకే జిల్లాకు రావడానికి అంతా భయపడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులున్నా, మత్స్యకారులకు వేట నిషేధ సాయం కింద ప్రభుత్వం రూ.259 కోట్లను విడుదల చేసిందన్నారు. ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బుడగట్లపాలెంలో తూతూమంత్రంగా టెండర్లను పిలిచి పునాదులు వేసిందని, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారుల వలసల నివారణకు స్కిల్ డెవలప్ సెంటర్‌ను నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మత్స్యకారులతో సంభాషించిన చంద్రబాబు

బుడగట్లపాలెంకు చెందిన పలువురు మత్స్యకారులు, మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సంభాషించారు. మొదట పోలేష్, రామలక్ష్మి దంపతులతో మాట్లాడారు. చేపల వేట వృత్తిలో ఇబ్బందులు, బోటు ప్రమాదాలను ఆయనకు వివరించారు. తమ గ్రామంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని కోరారు. తర్వాత రాంబాబు, ఎర్రయ్యతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఎండు చేపలు అమ్మే లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సిఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. చేపలు ఎండబెట్టే విధానం, రోజువారీ ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సిఎం... చేపల బోట్ల మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు.

బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ముఖాముఖి

పి-4 విధానంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖాముఖి నిర్వహించారు. బంగారు కుటుంబానికి ఎంపికైన అల్లుపల్లి లక్ష్మమ్మ కుటుంబానికి ఏవిధంగా సాయం అందించగలరో మార్గదర్శులు పి.వి.ఎస్ రామ్మోహన్‌కు చెప్పమన్నారు. అనంతరం సూరాడ అప్పన్నతో కుటుంబం ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని ఆ కుటుంబానికి ఏవిధంగా ఆదుకుంటారో చెప్పాలని మార్గదర్శులు జి.శ్రీరామ్మూర్తికి సూచించారు.

సిఎం పర్యటన సాగింది ఇలా...

12.35 గంటలకు బుడగట్లపాలెం హెలీప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.
12.45 నుంచి 1.45 వరకు మత్స్యకారులతో మాటామంతీ.
1.45 నుంచి 2.15 గంటల వరకు లంచ్ బ్రేక్.
2.20 గంటలకు ప్రజా వేదికకు చేరుకున్న సిఎం.
2.25 గంటలకే వేట నిషేధ సాయం చెక్కు పంపిణీ.
3.20 గంటలకు నుంచి 4.13 గంటల వరకు ప్రసంగం.
4.30 గంటల నుంచి 5.35 వరకు కార్యకర్తలతో సమావేశం.
5.43 గంటలకు విశాఖకు తిరుగు ప్రయాణం.

వాడివేడిగా మండల సమావేశం

ప్రజాశక్తి- కొత్తూరు

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సవర సావిత్రి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సమావేశం వాడివేడిగా సాగింది. ముందుగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై సిడిపిఒ విమలకుమారి, సూపర్‌వైజర్ పర్యవేక్షణ లేదని సభ్యులంతా ఒక్కసారిగా వారిపై ధ్వజమెత్తారు. ప్రజాప్రతినిధులకు ఎటువంటి సందర్భంలోనూ పిలవకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ పిఒ, సూపర్‌వైజర్లపై సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవర(ప్రసాదరావు తెలిపారు. మెట్టూరు బిట్-3, పొన్నుటూరు పంచాయతీలో భాసమస్యలు పరిస్కరం కావడం లేదని సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి ఎత్తు సంతోష్‌కుమార్‌లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ నారాయణరావును ప్రశ్నించారు. దీనికి బదులుగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని

ప్రశ్నిస్తున్న సభ్యుడు సంతోష్‌కుమార్

తెలిపారు. ఎపిఒ ప్రేమలతను వసప సర్పంచ్ ఆఫీసరరావు మాట్లాడుతూ ఉపాధి పనులు ప్రారంభానికి ఫీల్డ్ అసిస్టెంట్లు పిలవడం లేదని ప్రశ్నించారు. ఎపిఒ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌కు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. పంచాయతీల్లో మూగజీవాల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేసేందుకు ఒక తొట్టికు రూ.33 వేలు ప్రభుత్వం అందజేస్తుందని, ఆసక్తిగల వారు ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపిపి మెండ సుమతి, ఎంపిడిం నీరజ, ఇఒపిఆర్‌డి వసంతకుమారి, సర్పంచ్‌లు, ఎంపిటిలు పాల్గొన్నారు.

ఇన్నేళ్లలో మత్స్యకారులకు ఏం చేశారు?

- ఎన్ని హార్బర్లు, పోర్టులు కట్టారో చంద్రబాబు చెప్పాలి
- మోసాలతోనే కూటమి ప్రభుత్వ పాలన
- మాజీ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల పైబడి పనిచేసిన చంద్రబాబు నాయుడు తన పాలనా కాలంలో మత్స్యకారుల ప్రయోజనాల కోసం ఏం చేశారో చెప్పాలని మాజీ మంత్రి, వైసిపి నాయకులు సీదిరి అప్పలరాజు డిమాండ్ చేశారు. నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు ఎన్ని హార్బర్లు, పోర్టులు కట్టారో

సమావేశంలో మాట్లాడుతున్న అప్పలరాజు

చెప్పాలన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి అండగా నిలిచిన మత్స్యకారులు మోసపోయారని చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో రెండు హార్బర్లు, పోర్టులు నిర్మాణం చేపట్టామన్నారు. బుడగట్లపాలెం పర్యటనలోనూ మత్స్యకారుల సమస్యలపై పట్టనట్లుగా వ్యవహరించారని విమర్శించారు. మత్స్యకారులు వలస ఎందుకు వెళ్తున్నారన్న మూల కారణాన్ని విడిచిపెట్టి మొక్కుబడి ప్రసంగాలు, వైసిపిపై విమర్శలు చేశారని చెప్పారు. వైసిపి ప్రభుత్వ హయాంలో బుడగట్లపాలెంలో హార్బర్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, వాటిని ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు మత్స్యకారులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప ఏనాడూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని విమర్శించారు. మత్స్యకారుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వలసలను నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. నిలిపివేసిన హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం మోసాలతోనే పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా లేనిపోని సాకులు చెప్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి తెలుసునన్నారు.

ఒడిశా గవర్నర్‌కు స్వాగతం

పలాస : ఒడిశా రాష్ట్ర గవర్నర్ కుంభంపాటి హరిబాబుకు తహశీల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తి శనివారం మధ్యాహ్నం స్వాగతం పలికారు. ఒడిశా నుంచి విశాఖపట్నం వైపు రోడ్డు మార్గం మీదుగా వెళ్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు సమాచారం వచ్చింది. స్వాగతం పలకాలని వెంటనే తహశీల్దార్‌కు ఆదేశించారు. అనంతరం గవర్నర్ రామకృష్ణాపురంలోని పవర్ గ్రిడ్ కార్యాలయంలో కొద్దిసేపు సేదతీర్చుకునేందుకు అతిథి సౌకర్యం కల్పించారు. కాశీబుగ్గ ఎస్ఐ నరసింహమూర్తి తన సిబ్బంది, శ్రీకాకుళం ఎఆర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆయన బయలుదేరు ముందు తహశీల్దార్ వీడ్కోలు చెప్పి వెనుదిరిగారు. కార్యక్రమంలో ఆర్ఐ కంచరాన ఖగేశ్వరరావు, రెవిన్యూ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

స్వాగతం పలుకుతున్న తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి

30లోగా చెల్లిస్తే పన్ను, వడ్డీ రాయితీ

శ్రీకాకుళం : నగరపాలక సంస్థ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాలు, ఖాళీ స్థలాల పన్నులపై ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీతో పాటు ఐదు శాతం పన్ను రాయితీని ఈనెల 30లోగా చెల్లించిన వారికి వర్తిస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ డి.వి.వి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలని సూచించారు. ఆస్తి పన్ను, కుళాయి పన్ను బకాయిదారులకు ఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. మే నుంచి ప్రస్తుతం ఉన్న వడ్డీతో పాటు రెండు శాతం అదనపు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వినియోగదారుల సౌకర్యార్థం సెలవు రోజుల్లోనూ పన్నులు చెల్లించేందుకు వీలు కల్పించినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు హడ్కోకాలనీ, గొంటివీధి, చౌదరి సత్యనారాయణ కాలనీ, కిల్లిపాలెం-1, 2 సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పన్నులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

ప్రజాసమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలంలోని సింతువలస ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. శనివారం చింతువలస, గౌరవానిపేట ప్రాంతాల్లోని అన్ని వీధుల్లో పర్యటించారు. మురుగునీటి సమస్య ప్రధానంగా ఉందని, సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అన్ని వీధుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాగునీటి పైపులు లేకపోవడంతో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యనూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దదాలమ్మ చెరువును మినీ రిజర్వాయరుగా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. చెరువుల ఆక్రమణలను తొలగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల నుంచి భూ సమస్యలు, విద్యుత్, కాలువలు, రోడ్లు వంటి వాటిపై ప్రజలు ఫిర్యాదులు అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

నోట మాటలు... నీటి మూటలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం జపం చేస్తుండడం చూస్తున్నాం. కేంద్ర సాయంతో పాటు ఇతర రూపాల్లో వచ్చిన నిధులను వాటి కోసమే ఖర్చు చేస్తూ ఇతర ప్రాంతాల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులను విస్మరిస్తున్నారన్న భావన ప్రజల్లో మొదలైంది. దీన్ని అంచనా వేసిన ప్రభుత్వ పెద్దలు జలవనరులశాఖ మంత్రితో ఒక విహారయాత్రకు రూపకల్పన చేశారు. నిధులు ఇచ్చినా, ఇవ్వకపోయినా జిల్లాలో ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి ఒక రకమైన హడావుడి చేస్తే ప్రభుత్వం తమ జిల్లాలకేదో మేలు చేస్తున్నట్లు ప్రజలు గుర్తిస్తారని భావించినట్లుగా ఉంది. అందులో భాగంగా జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఈనెల 22వ తేదీన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి టెక్కలిలోని వంశధార ఎడమ కాలువకు సంబంధించి మదనగోపాల సాగరాన్ని పరిశీలించారు. వంశధార ప్రాజెక్టులో ప్రధాన భాగమైన హిరమండలం రిజర్వాయర్ పనులు ఏ మేరకు వచ్చాయో పరిశీలించి, కేవలం 720 ఎకరాల ఆయుకట్టు సాగులో ఉన్న మదనగోపాల సాగరాన్ని వారు చూడడం తలను వదిలేసి తోకను పట్టుకున్నట్లుగా ఉంది. హిరమండలం రిజర్వాయర్ పనులు పరిశీలించి సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేది. అక్కడకి సమీపంలోనే గొట్టాబ్యారేజీ చూసి ఉంటే దాని పరిస్థితి ఏమిటో తెలిసొచ్చేది. బ్యారేజీ దిగువ భాగాన అప్రాన్ బాగా దెబ్బతిని రాళ్లు తేలిపోయాయి. వంశధార కాలువలను ఏదేని ప్రాంతంలో చూసి ఉంటే వాటి దుస్థితి అమాత్యుల వారికి తెలిసేది. కుడి, ఎడమ కాలువలు అత్యంత దయనీయంగా ఉన్నాయి. 2014-19 నుంచి అధికారులు పలు పర్యాయాలు ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నారు. వాటి ఆధునికీకరణకు రూ.1500 కోట్ల వరకు అవసరం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బడ్జెట్‌లో ఇందుకోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. వంశధార కాలువల ఆధునికీకరణ పనులు చేస్తామంటూ మంత్రి నిమ్మల రామానాయుడు నోటి మాటగా మాత్రం చెప్పేశారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ఏ ప్రాజెక్టుకూ నిధులు విడుదలయ్యే ఆస్కారమే లేదు. అంటే అమాత్యుల మాటలు వట్టి నీటి మూటలేనని తేలిపోయింది. వంశధార కాలువలను పరిశీలించి ఉంటే షట్టర పరిస్థితీ తెలిసేది. కాలువలపై ప్రస్తుతం ఉన్న షట్టర్లు దయనీయస్థితిలో ఉన్నాయి. 2009లో షట్టర్ల కొనుగోలులో చోటుచేసుకున్న అవినీతిపై అప్పట్లో సిఐడి కేసు నమోదు చేయడంతో, అది నేటికీ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. దీంతో కొత్త షట్టర్లు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతోపాటు నరసన్నపేట, టెక్కలి డివిజన్లలో కోట్లాది రూపాయల విలువ చేసే షటర్లు మూలకు చేరాయి. ప్రభుత్వం తలుచుకుంటే ఒక్క కలం పోటుతో దీనికి విముక్తి కలిగించొచ్చు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడు నాయకులపై ఉన్న సిఐడి, పోలీసు కేసులను రద్దు చేసుకుంటున్న

పాలకులు, ప్రజలకు మేలు చేసే షట్టర్ల కేసును మాత్రం అలానే ఉంచుతున్నారు. అంతెందుకు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ విచారణలో ఉన్న రూ.రెండు వేల కోట్ల విలువైన నీరు-చెట్టు పనులకు కేసుల నుంచి విముక్తి కల్పించి టిడిపి నాయకులు, కార్యకర్తలకు డబ్బులు చెల్లిస్తోంది. టిడిపి, వైసిపిలకు తమ పార్టీ ప్రయోజనాలు, కార్యకర్తల బాగు కోసం తప్ప ప్రజల మేలు కోసం ఆలోచిస్తున్నట్లు కనిపించడం లేదు. పైగా కోర్టు అనుమతి పొంది షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని ఇరువురు మంత్రులు ఉచిత సలహా ఇస్తున్నారు. అధికారుల పరిధిలోనే ఆ అంశం ఉంటే, ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేది. అది సాధ్యం కాకే ప్రభుత్వం, అమాత్యుల దయాదాక్షిణ్యాల కోసం ప్రజలు ఎదురుచూడాల్సి వస్తోంది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ముస్లిం వ్యతిరేక వక్ఫ్ సవరణ చట్టంపై ముస్లిములు తమ నిరసన గళం వినిపించడం ప్రారంభించారు. శ్రీకాకుళం నగరంలో ఈనెల 24వ తేదీన నిర్వహించిన ర్యాలీకి ముస్లిం మహిళలు, పిల్లలు, యువత పెద్దఎత్తున తరలిరావడం వారిలో అంతర్లీనంగా ఉన్న ఆగ్రహానికి అద్దం పడుతోంది. మండుటెండను సైతం లెక్క చేయకుండా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా తమకు జరిగే అన్యాయంపై గళమెత్తారు. వారికి సంఘీభావంగా సిపిఎం, ఇతర వామపక్ష నాయకులు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు మద్దతు పలికారు. ప్రధాన రాజకీయ పక్షాలైన టిడిపి, వైసిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలను ముస్లిముల జాయింట్ యాక్షన్ కమిటీ ఆహ్వానించినా, వారు హాజరు కాకపోవడం ముస్లిములపై వారి వైఖరి అద్దం పడుతోంది. ముస్లిం, మైనార్టీల సంక్షేమం అంటూ నిత్యం పల్లించే టిడిపి, వైసిపి, జనసేన పెద్దలు వారి ఆందోళనలకు మద్దతు తెలపకపోవడం వారి సంక్షేమంపై చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోంది. ఇఫ్తార్ విందు రోజు వారి మాదిరిగానే నమాజు టోపీలు ధరించి వారిని కౌగిలించుకుని ఎక్కడ లేని ప్రేమ ఒలకబోయడం చూస్తున్నాం. ముస్లిములకు కష్టం వచ్చినప్పుడు మాత్రం వైసిపి, టిడిపి, జనసేన నాయకులు కనీసం వారికి ముఖం చూపించడానికి ఇష్టపడనట్లుగా ఉంది. అయినా బిల్లునే అడ్డుకోని వారు ర్యాలీకి మాత్రం ఏ ముఖం పెట్టుకుని వస్తామని అనుకున్నారో ఏమో ముస్లిముల నిరసన ప్రదర్శనకు దూరంగా ఉన్నట్లు ఉంది. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు పార్లమెంట్‌లో టిడిపి, జనసేన మద్దతు పలకడం ద్వారా అప్పుడే ముస్లిములకు అన్యాయం చేసినట్లయింది. వక్ఫ్ సవరణ చట్టం విషయంలో వైసిపి నాటకం మరీ రక్తికట్టించింది. లోక్‌సభలో ఎన్‌డిఎకు బలం ఉండడంతో అక్కడ వ్యతిరేకంగా ఓటేసింది. రాజ్యసభలో ఎన్‌డిఎ ప్రభుత్వానికి బలం లేకపోవడంతో బిల్లు వీగిపోతుందనే ఉద్దేశంతో అనుకూలంగా ఓటేసింది. మతాల మధ్య చిచ్చు పెట్టి, ప్రజల మధ్య చిచ్చు పెట్టడంలో ఆరితేరిన బిజెపి, వక్ఫ్ సవరణ చట్టం తీసుకొచ్చి ముస్

ప్రజాశక్తి
www.prajasakti.com

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న గోపీబాల

డిఎల్‌పిఒ సందర్శన

మెళియాపుట్టి: మండలంలో చాపరలో చెత్త సంపద కేంద్రం, డ్రెయినేజీలను టెక్కలి డిఎల్‌పిఒ గోపీబాల శనివారం పరిశీలించారు. పారిశుధ్యం లోపించకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోసి రామారావు, కార్యదర్శి చింతల అప్పారావు ఉన్నారు. అలాగే కోసమాల గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల గ్రామస్తులు తమ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని కలెక్టర్ నిర్వహించిన మీకోసంలో వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులతో గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉర్లన రవికుమార్, మాణిక్ శ్రీను, బొచ్చు వనజాక్షి, వెంకటరావు, ధర్మారావు, నారాయణరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ ఢిల్లీరావు

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు

వజ్రపుకొత్తూరు: స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష సహకారంతో పెద్దబొడ్డపాడు పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ తమ్మినేని ఢిల్లీరావు తెలిపారు. సీతాపురంలో చేపడుతున్న డ్రెయినేజీ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .రూ.8 లక్షలతో పూర్తిస్థాయి డ్రెయినేజీ వ్యవస్థ, నుయ్యి పునరుద్ధరణ, ప్లాట్‌పారం, సిసి రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. బొడ్డపాడు, కూర్మనాథపురం, కొల్లిపాడు గ్రామాల్లో రూ.20 లక్షలతో మట్టి, సిసి రోడ్డు నిర్మిస్తున్నామని అన్నారు. తాగునీటి కోసం కోనేరులో పూడిక తీత పనులు, 360 మీటర్ల డ్రెయినేజీ నిర్మాణనం చేపడుతున్నామని అన్నారు. ఈయనతో పాటు టిడిపి నాయకులు తమ్మినేని బాలకృష్ణ, తిరుపతి, బమ్మిడి సూర్యనారాయణ ఉన్నారు.

ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

మెళియాపుట్టి: జిల్లాలో అత్యధిక గిరిజనులు ఉన్న మెళియాపుట్టి మండల కేంద్రంలో ఐటిడిఎను ఏర్పాటు చేయాలని తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని శనివారం విలేకరులతో మాట్లాడారు. ఐటిడిఎ ఏర్పాటు అయితే గిరిజనుల మౌలిక సౌకర్యాలు మరింత మెరుగుపడతాయన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి మార్గం కలుగుతుందన్నారు. గిరిజనుల విద్యాభివృద్ధికి డిగ్రీ కళాశాల ఏర్పాటు అవసరం ఉందని అన్నారు. డిగ్రీ చదువుకోవాలంటే 50 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిడిఎ సేవలకు వెళ్లాలంటే సుమారు వంద కిలోమీటర్ల దూరంలోని పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేటకు వెళ్లేందుకు వ్యయ, ప్రయాసలు తగ్గుతాయని అన్నారు. అసెంబ్లీలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ కార్యరూపం దాల్చడం లేదని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, సర్పంచ్‌లు పెద్దింటి చంద్రరావు, గణేష్ ప్రధాన్, జనపరెడ్డి కన్నబాబు, ఎంపిటిసి ప్రతినిధి రుషి పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ ధ్రువపత్రాలు అందజేత

పొందూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తిచేసిన పలువురు విద్యార్థులకు వృత్తి విద్య ఇంటర్న్ షిప్ ధ్రువపత్రాలను శనివారం ఎంఇఒ-2 పట్నాన రాజారావు పంపిణీ చేశారు. ఐటి, ఐటిఇఎస్ కోర్సుల్లో 10 రోజులు శిక్షణ పొందిన విద్యార్థులకు ఈ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.వెంకటరావు, ఐసిఎ ఒకేషనల్ కో-ఆర్డినేటర్ శంకరరావు, తిరుపతిరావు, ఒకేషనల్ ట్రైనర్ బి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రామారావు

పారిశుధ్య పనులు పరిశీలన

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో చాలా కాలంగా కాలువల్లో చెత్తా చెదారం పేరుకుపోయింది. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గౌతు శిరీష విడుదల చేసిన ప్రత్యేక నిధులతో మురులు కాలువలను శుభ్రం చేస్తున్నారు. శనివారం కాశీబుగ్గ గున్నేశ్వర నగర్, పూజారి వీధి, తిలక్ నగర్ వెనుక భాగం, పలాస ఏరియాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు, అన్నపూర్ణ ఆశ్రమం వీధి, సీతారామ నగర్ ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మురుగు కాలువలు శుభ్రం చేయడంతో పాటు క్లీన్ అండ్ గ్రీన్ ఉంచేందుకు తన వంతుగా కృషి చేస్తున్నాని చెప్పారు.

ఆలయ నిర్మాణానికి వితరణ

కవిటి: కవిటి నుంచి సముద్ర తీరానికి చేరుకునే మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి దాతలు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా ఈదుపురానికి చెందిన అలగరి నాగమ్మ వంద బస్తాల సిమెంట్ తనవంతుగా అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి.పి.రెడ్డి, మొగలిపురి సీతారాం, ఆరింగి మధు, పాండవ రామారావు, భావన రవి, జన్ని లోకనాథం, చందాన కోదండరాం, పొల్లాయి రుద్రయ్య, పి.హేమాచలం, పి.దుర్యోధన పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

రణస్థలం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం చాలా అవసరమని శ్రీసాయి సుధా కంప్యూటర్స్ ట్రైనర్ పి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రణస్థలం, లావేరు మండలాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో కంప్యూటర్ శిక్షణలో ప్రాథమిక కోర్సు అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ నైపుణ్యాలు, వర్డ్ అండ్ ఎక్సెల్ ప్రాసెసింగ్ నైపుణ్యాలు, వెబ్ అండ్ ఇంటర్నెట్ నైపుణ్యాలు, ఇ-మెయిల్ నైపుణ్యాలు తదితర కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

టెక్కలి : వివిధ రకాల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రజా చైతన్య కళాసమితి వ్యవస్థాపకులు దూసి ఆంధ్రాస్టాలిన్ ఆన్నారు. స్థానిక ప్రజా చైతన్య కళా సమితి భవనంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తులను వెలికితీసేందుకు ఇటువంటి శిబిరాలు దోహదపడతాయన్నారు. ఒకపక్క విద్యాబోధన, విజ్ఞానం, వినోదం, ఉత్తమ వ్యక్తిత్వం వంటి లక్షణాలు కూడా నేర్పిస్తామన్నారు. అధ్యక్షులు ఉత్తర కవాటం గణపతిరావు మాట్లాడుతూ సామాజిక చింతనతో నిర్వహించే ఈ శిబిరం 20 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. మండపా కాలనీ, ఎన్‌టిఆర్ నగర్ వంటి ప్రాంతాల నుంచి సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి చిలుకు కృష్ణారావు, మూల తాతయ్య, ఆనిశెట్టి చిట్టెన్న, బోడ్డ ఆయ్యబాబు, రేజేటి వెంకటరమణమూర్తి, తమ్మినేని వైకుంఠరావు, జి.మోహనరావు, మార్పు నారాయణమూర్తి పాల్గొన్నారు.

రహదారి పైనే వాహనాల పార్కింగ్

- బస్సులు, వాహనాలతో ప్రయాణికుల ఇబ్బందులు
- సుభద్రాపురం కూడలిలో ప్రమాదకరంగా ట్రాఫిక్
- పట్టించుకోని పోలీసులు

సుభద్రాపురం కూడలిలో నిలుపుదల చేసిన వాహనాలు

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని తాళ్లవలస పంచాయతీ సుభద్రాపురం కూడలి జాతీయ రహదారిపై ప్రమాదకరమైన పరిస్థితిలో ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు టిఫిన్ కోసం రహదారి గుండా ప్రయాణించే వాహనాల్లో వచ్చే ప్రయాణికులు వెంకట కామాక్షి సూర్య హోటల్లో అల్పాహారం కోసం కార్లును జాతీయ రహదారిపైన వంతెన కింద ఇష్టానుసారంగా నిలుపుదల చేసి టిఫిన్ కోసం వెళ్లి గంటల తరబడి వాహనాలు అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా నిలిపివేయడంతో అటుగా వెళ్లే విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే ఆర్‌టిసి బస్సులు, విశాఖపట్నం, శ్రీకాకుళం వెళ్లే ప్యాసింజర్ బస్సులు, ఇతర వాహనదారులకు సుభద్రాపురం కూడలికి వచ్చేసరికి రహదారిపైనే ఇష్టానుసారంగా వాహనాలు నిలుపుదల చేసి ఉండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఉదయం 9 గంటల సమయంలో విజయనగరం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ బస్సును టిఫిన్ కోసం నిలుపుదల చేసిన కారు బస్సుపైకి దూసుకెళ్లింది. బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరియడంతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. లేకుంటే పెను ప్రమాదం జరిగేదని పలువురు వాపోతున్నారు.

ప్రమాదకరంగా ట్రాఫిక్

సుభద్రాపురం కూడలిలో టిఫిన్ కోసం వంతెన కింద సుభద్రాపురం, చీపురుపల్లి రోడ్డు, రణస్థలం నుంచి శ్రీకాకుళం వెళ్లే జాతీయ రహదారి సర్వీసు రోడ్డు మొత్తం కార్లు, ఇతర వాహనాల పార్కింగ్‌తో నిండిపోతుంది. టిఫిన్ హోటల్ జాతీయ రహదారిని అనుకుని ఉండడంతో అక్కడ పార్కింగ్‌కి స్థలం లేకపోవడంతో వాహనదారులు రహదారిపైనే వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుదల చేస్తున్నారు. దీంతో ఇతర వాహనాలు రాకపోకలకు, నడిచి వెళ్లేందుకు కూడా ఆస్కారం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా అటువైపు నుంచి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది రాకపోకలు సాగిస్తున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గతంలో సుభద్రాపురం కూడలిలో ప్రతిరోజు పోలీస్ కానిస్టేబుల్‌ను పెట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా రహదారిపై వాహనాలు అక్రమ పార్కింగ్‌లు చేయకుండా అప్పటి పోలీస్ అధికారులు చర్యలు చేపట్టేవారు. ఇప్పుడు అలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తే రహదారిపై వాహనాలు పార్కింగ్ చేయకుండా నిరోధించడంతో పాటుగా ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

ఇటీవల బుడుమూరు సంత కూడలిలో ఓ దుకాణదారునికి ఇంకో దుకాణం బాలాజీ ఫెట్ లైజర్ బోర్డు అడ్డంగా ఉందని అది తియ్యకపోతే కేసుకట్టి అరెస్టు చేస్తానని లావేరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ ఎఎస్ఐ హెచ్చరించి భయభ్రాంతులకు గురి చేశారు. అయితే సుభద్రాపురంలో జాతీయరహదారిపై రోజూ వందలాది వాహనాలు అక్రమంగా పార్కింగ్ చేస్తున్నా, వాహనాల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నా పోలీసులు పోలీసులు పట్టించుకోకపోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సుభద్రాపురం కూడలిలో రహదారిపై అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాహనాలు అక్రమంగా పార్కింగ్ చేయకుండా ఉండేందుకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, హోటల్ యజమానులకు పోలీసులు కౌన్సింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే ముందుస్తుగా చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

మృతి చెందిన తారకమ్మ

ఆర్‌టిసి బస్సులో మహిళ మృతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఆర్‌టిసి బస్సులో విశాఖ వెళ్తున్న ప్రయాణికురాలు గొజ్జ తారకమ్మ (45) శనివారం శ్రీకాకుళం చేరుకున్న సమయంలో ఆకస్మాత్తుగా మృతి చెందింది. ఆమె కూర్చున్న సీట్లోనే కుప్పకూలి పోవడంతో ఆమెను తోటి ప్రయాణికులు, ఆర్‌టిసి సిబ్బంది కిందికి దించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. ఆ సమయంలో పక్కనే పదమూడేళ్ల వయసున్న ఆమె కుమారుడు కూడా ఉండడంతో మృతురాలిని గుర్తించారు. ఆమె సోంపేట మండలం సిరిమామిడి గ్రామానికి చెందింది. భర్త ఉమామహేశ్వరరావు పలాసలోని ప్రైవేటు హోటల్‌లో పని చేస్తున్నాడు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్దకుమార్తెకు ఏడాది క్రితం వివాహం కాగా చిన్న కుమార్తె, కుమారుడు ఆమెతో పాటు సిరిమామిడిలోనే ఉంటున్నారు. ఒంట్లో బాగా లేదని పలాసలోని ప్రైవేటు ఆస్పత్రికి వచ్చిన ఆమెకు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో శనివారం ఉదయం ఇంటినుంచి కొడుకును తోడు తీసుకుని బయలు దేరి ఆమె శ్రీకాకుళం చేరుకునే సమయంలో ప్రాణాలు కోల్పోయింది. ఆర్‌టిసి ట్రాఫిక్ సిఐ, ఇతర అధికారులు ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఆమె బందువులకు మృతదేహాన్ని అప్పగించడంతో సిరిమామిడి గ్రామానికి తరలించారు.

'బాహుదా'కు నీటిని విడిచిపెట్టాలి

ఇచ్ఛాపురం: బాహుదా నదికి నీటిని విడిచిపెట్టాలని సీడాప్ మాజీ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఒడిశా చీఫ్ ఇంజనీర్, మైనర్ ఇరిగేషన్ వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ చిన్మాయ్ రంజన్ రౌట్ కార్యాలయానికి శనివారం లేఖ రాశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నదిలో నీరు లేకపోవడంతో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ప్రజలు నీటికి అవస్థలు పడుతున్నారని అన్నారు. పట్టణంలో భూగర్భ జలాలు అడుగంటడంతో మరింత జఠిలమైందన్నారు. అలాగే శ్రీకాకుళం కలెక్టర్‌కు ఫోన్‌లో సమస్యను వివరించారు.

మండల పరిషత్ ఎఒగా పార్వతీశం

నందిగాం : మండల పరిషత్ ఎఒగా పార్వతీశం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకునిగా పనిచేసే ఉద్యోగోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయనను కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు అభినందనలు తెలిపిన వారిలో మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు సంతోష్‌కుమార్, రమణబాబు లక్ష్మణ, దిల్లేశ్వరరావు, ఉమాపతి ఉన్నారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

పాతపట్నం : పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ హేమసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే కళాశాలలో చేరడానికి సంబంధిత ధ్రువపత్రాలతో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో చేరాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'పది' విజేతలకు సత్కారం

ప్రజాశక్తి- పాతపట్నం

నియోజకవర్గంలోని పదో తరగతి టాపర్లకు సన్మానించామని పారశెల్లి సరస్వతి జ్ఞాపకార్థం, రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు తెలిపారు. స్థానికశాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కాలరాజు అధ్యక్షతన శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత ఎంపిడిఒ చిరంజీవి, మధుబాబు, జె.జె.ఎస్.ప్రతాప్, పారశెల్లి రామరాజు పాల్గొని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు కార్పొరేట్‌కు ధీటుగా మార్కులు సాధించడం గర్వకారణమన్నారు.

పరామర్శ

శ్రీకాకుళం రూరల్ : మండలం కరజాడ గ్రామంలో జామి జయలక్ష్మి అనారోగ్య కారణంగా మరణించారని తెలుసుకొని వారి కుటుంబాన్ని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు గొండు స్వాతి శంకర్ శనివారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పశు వైద్య సేవలు విస్తృతం

ప్రజాశక్తి- పాతపట్నం

పశు వైద్యులు, సిబ్బంది టీంగా ఏర్పడి పాడి రైతుకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలలని పశుసంవర్ధకశాఖ టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ బి.జయరాజ్ అన్నారు. స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ పాడి సంపద తగ్గినా, పాల ఉత్పత్తి మాత్రం గణనీయంగా పెరిగిందని, దీనికి ప్రధాన కారణం సంకరజాతి పశువులు పెరగడమేనని చెప్పారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి జోగారావు, ఎంపిటిసి కొండాల ఎరకయ్య, టెక్కలి డిడి జయరాజ్, కోటబొమ్మాళి ఎడి లోకనాథం, వీరభద్రస్వామి, మృత్యుంజయరావు, రమణయ్య, చంద్రరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ వెంకటరావు, ఎఒ తిరుపతి పట్నాయక్, సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు, డాక్టర్ పి.అనిల్, కె.మౌనిక పాల్గొన్నారు.

సిఎం దృష్టికి పలాస సమస్యలు

ప్రజాశక్తి- పలాస

ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం మత్స్యకార చేయూత పథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలాస నియోజకవర్గం పరిధిలోని ఆఫ్‌షోర్, రైల్వే బ్రిడ్జి, కేంద్రీయ విద్యాలయం నిర్మాణం వంటి ప్రధాన సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సిఎం సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు.

చంద్రమౌళి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- కవిటి

జమ్మూ-కాశ్మీర్‌లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రమూకలు చేపట్టిన దాడిలో విశాఖపట్నానికి చెందిన విశ్రాంత బ్యాంకు అధికారి చంద్రమౌళి మృతి చెందిన విషయం విదితమే. ఈ క్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ విశాఖలోని పాండురంగాపురంలోని చంద్రమౌళి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ముందుగా చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీఇచ్చారు. అదే సమయంలో దేశంలో ఉగ్రవాదం తుడిముట్టించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేకును కట్ చేస్తున్న శంకర్ తదితరులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరపాలక సంస్థగా రూపు మార్చుకున్న శ్రీకాకుళం పట్టణ అభివృద్ధిలో పసగాడ సూర్యనారాయణ పేరు శాశ్వతంగా నిలిచి పోతుందని మాజీ కౌన్సిలర్ పాండ్రంగి శంకర్ అన్నారు. శనివారం నగరంలోని మారుతి థియేటర్ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాయాబజార్ సినిమాను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో థియేటర్ యజమాని రామకృష్ణతో కలిసి కేకును కట్ చేసి పంచి పెట్టారు. స్వర్గీయ పసగాడ సూర్యనారాయణ మున్సిపల్ చైర్మన్‌గా, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగా, ఎంపిగా, రాష్ట్ర మంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలందించారని, ఆయన పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అనంతరం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు దుంగ శ్రీధర్, సీనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు పి.వి.రమణమూర్తి, పి.అప్పారావు, త్రిపురాన చంద్రశేఖర్, ఎస్.ఎస్.సత్యనారాయణ, జగదీశ్ పట్నాయక్, దుర్గాప్రసాద్, శ్రీను, అక్కినేని ఫ్యాన్స్ పి.సంతోష్, ఎల్.శ్రీను, పి.సురేష్, నందమూరి కల్యాణరామ్ ఫాన్స్ అధ్యక్షులు బుర్రి మధు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిలో 'పసగాడ' పేరు శాశ్వతం

నియోజక వర్గంలో శాసనసభ్యునిగా పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం రూ.కోట్ల విలువ చేసిన భూములను దశాబ్దాల క్రితమే ప్రభుత్వానికి దానంగా ఇచ్చి స్కూళ్లు నిర్మించారన్నారు. నేటికి ఆయన పేరుతో పిఎస్ఎన్ఎం స్కూల్‌ను నగరపాలక సంస్థ నిర్వహిస్తోందన్నారు. అలాగే నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కోడి రామ్మూర్తి స్టేడియం, అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణాలకు వారిచ్చిన స్థలాలేనని గుర్తు చేశారు. ఆయన కాంస్య విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అనంతరం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు దుంగ శ్రీధర్, సీనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు పి.వి.రమణమూర్తి, పి.అప్పారావు, త్రిపురాన చంద్రశేఖర్, ఎస్.ఎస్.సత్యనారాయణ, జగదీశ్ పట్నాయక్, దుర్గాప్రసాద్, శ్రీను, అక్కినేని ఫ్యాన్స్ పి.సంతోష్, ఎల్.శ్రీను, పి.సురేష్, నందమూరి కల్యాణరామ్ ఫాన్స్ అధ్యక్షులు బుర్రి మధు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వైబ్రో స్కానింగ్ పరీక్షలు

ప్రజాశక్తి- అరసవల్లి

స్థానిక డే అండ్ నైట్ జంక్షన్‌లోని కేర్ ఆస్పత్రిలో శనివారం అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో కాలేయ సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైబ్రో స్కానింగ్ నిర్వహించారు. ప్రముఖ వైద్యులు ఆర్.ప్రశాంత్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సహకారంతో కాలేయం సమస్యతో బాధపడుతున్న 40 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ హెపటైటిస్ లక్షణాలు కనిపించేటప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించు కోవాలన్నారు. అక్షయ సేవలు అమోహమని, ప్రతినెలా రోగులకు ఉచితంగా కాలేయ పరీక్షలు నిర్వహించటం హర్షణీయమన్నారు. సేవాసమితి అధ్యక్షులు బొడిగి మధు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో డాక్టర్ ప్రశాంత్ సహకారంతో ప్రతినెల కాలేయానికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా జరిపిస్తున్నామని,

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కాలేయ సమస్యతో ఎంతోమంది నిరుపేదలు బాధ పడుతున్నట్లు తమ దృష్టికి రావడంతో కచ్చితంగా వైబ్రో స్కానింగ్ నిర్వహించినట్లు తెలిపారు. జీర్ణప్రక్రియల్లో కాలేయం కీలకపాత్ర పోషిస్తుందని, శరీరంలోని అత్యంత ప్రత్యేకమైన అవయవమైన కాలేయం తిరిగి పెరిగే గుణం కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి కిరణ్‌కుమార్, సుధాకర్, రమణ, క్లినిక్ స్పెషలిస్ట్ వినయ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న స్వర్ణమణి

అనర్హత ఆదేశాలు వచ్చే వరకు కౌన్సిలర్‌నే

ఇచ్ఛాపురం: తన అనర్హత ఆదేశాలు వచ్చేంత వరకు కౌన్సిలర్‌గా తనకి అన్ని హక్కులు ఉంటాయని, సమావేశానికి ఎజెండా తనకి అవకాశం ఇవ్వాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి అన్నారు. ఈ మేరకు ఇన్‌ఛార్జి కమిషనర్ వినయ్‌ప్రసాద్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన కౌన్సిలర్ సభ్యత్వం రద్దు విషయమై తదుపరి చర్యలు తీసుకోవడానికి మార్చి నెలలో కౌన్సిల్ తీర్మానం చేశారని అనారు. ఎపి మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం తన అనర్హత విషయం జిల్లా జడ్జి నిర్ణయాన్ని పంపించాలన్నారు. జిల్లా జడ్జి నుంచి నిర్ణయం వచ్చేవరకు సెక్షన్ 17(3) ప్రకారం తనకు కౌన్సిలర్‌గా అన్ని హక్కులూ ఉంటాయని అన్నారు. ఈ నెల 30న నిర్వహించనున్న కౌన్సిల్ సాధారణ సమావేశానికి తనకు ఎజెండా పంపలేదన్నారు. అలాగే తన అనర్హత విషయం జిల్లా జడ్జి నిర్ధారించినట్టు ఉత్తర్వులు ఇవ్వలేదనానరు. మున్సిపల్ కమిషనర్ సెక్షన్ 17(3)ను ఉల్లంఘించి కౌన్సిల్ సమావేశానికి ఎజెండా పంపించలేదని పేర్కొన్నారు. జిల్లా జడ్జి నిర్ణయం వరకు కౌన్సిలర్ గా గుర్తించాలన్నారు.

మట్టి నమూనాల సేకరణ

బూర్జ: మండలంలో వ్యవసాయ శాఖాధికారి ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మట్టి నమూనాలు సేకరించారు. మండలంలో 997 మట్టి నమూనాలు లక్ష్యంగా నిర్దేశించారు. రైతుల పొలాల్లో ఏయే పోషకాలు ఎంత ఉన్నాయని మట్టి నమూనాలు విశ్లేషణ ద్వారా తెలుసుకొని రైతులు వేసుకునే పంటలకు ఏ ఎరువు ఎంత మోతాదులో వేసుకోవాలో తెలియ